

మిగతా 2లో

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డికి నివాళులర్పించిన ఆరోగ్యశాఖ మంత్రి




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం17 నవంబర్ 2025 | పేజీలు : 10




# ప్రజా సమస్యలే ఊపిరి
# పేదరిక నిర్మూలనే లక్ష్యం

సిపిఐ పార్టీకి శతజయంతి ఉత్సవాలు
అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు
బస్సు జాతరలో పశ్య పద్మ



# జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య సేవలు మెరుగుదల



24/7 నిరంతర వైద్య సేవలు

ఆరోగ్య సేవలు పటిష్ట పర్యవేక్షణకు

కలెక్టరేట్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 2లో

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరసింహారెడ్డికి నివాళులర్పించిన ఆరోగ్యశాఖ మంత్రి

**అల్లాదుర్గం నవంబర్ 16 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మండల సీనియర్ నాయకులు చిల్వర్ గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి ఆదివారం మృతి చెందిన విషయం తెలుసుకుని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆయన పార్థివ దేహాన్ని కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ఆయన మృతి పార్టీకి తీరని నష్టమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

**వేల్పుగొండ వెంకటేష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన**




**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) :నవంబర్ 16** : మండల పరిధిలోని కాద్లూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుగొండ విట్టల్ గౌడ్ పెద్ద కుమారుడు వెంకటేష్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందాడు. ఆదివారం రోజున దశదినకర్మ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరయ్యారు. వెంకటేష్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేష్ గౌడ్ ఇద్దరు పిల్లల్ని దగ్గరికి తీసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి ఎల్లప్పుడు అన్నివేళలా అండగా ఉంటామని అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ ,మాజీ మండల అధ్యక్షులు మాన్ కిషన్ సుబేదార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, మండల కో ఆప్షన్ నెంబర్ మజార్, ఎన్ ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి,టేక్మాల్ గ్రామ అధ్యక్షులు భక్తుల కిషోర్ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య సేవలు మెరుగుదల

మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 16 : జిల్లావ్యాప్తంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు దిశగా వైద్యాధికారు లు పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం శంకరపేట (ఆర్) మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాజరు పుస్తకాలు, మందులు, స్టాక్ బోర్డులను నిషితంగా పరిశీలించారు. వైద్య సేవలపై రోగులను ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పేదలందరికీ ఉచిత నాణ్యమై న వైద్య సేవలు అందుతున్నా యని, వైద్యాధికారులు సమయపాలన కచ్చితంగా పాటిస్తూ విధులకు హాజరవు తున్నారని తద్వారా రోగులకు వైద్య సేవలు అందించగలుగుతున్నామన్నారు. జిల్లాలో ఆస్పత్రులు సిబ్బంది మెరుగయ్యాయని తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని ఆసుపత్రులు, వైద్య ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సీసీటీవీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా వైద్య వృత్తి పేరిట నకిలీలు ఉంటే తట్టరీత్యా శిక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ఊపిరి పేదరిక నిర్మూలనే లక్ష్యం

**నారాయణఖేడ్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నేతలు ప్రణామాలు అర్పించారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ ఆనంద్ అధ్యక్షత వహించారు.అనంతరం నిర్వహించిన సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ మాట్లాడుతూ,సిపిఐ పార్టీకి 100 యేండ్ల శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రజా సమస్యలే ఊపిరిగ, పేదరిక నిర్మూలనే లక్ష్యంగ, భారత రాజకీయ ప్రస్థానంలో సిపిఐ పోషించిన పాత్రను విపులంగా వివరించారు. దేశంలో పదుల సంఖ్యలో రాజకీయ పార్టీలు పుట్టి మాయమైనప్పటికీ, సిపిఐ మాత్రం తన సిద్ధాంతాలు, ప్రజల పట్ల నిబద్ధత, పోరాట స్ఫూర్తి వల్ల శతాబ్ద కాలంగా ప్రజల మధ్య మరింత బలంగా నిలుస్తోందని పేర్కొన్నారు.నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరగబడి ప్రజలకు న్యాయం చేసిన మొదటి శక్తి సిపిఐ అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించిన త్యాగం వల్లే పది లక్షల మంది రైతులకు భూములు అందాయని,ఆ పోరాటం భారత భూసంస్కరణల చరిత్రలో అత్యంత గొప్ప ఘట్టమని పేర్కొన్నారు.
సిపిఐ ప్రజల సమస్యలపై గళమెత్తే పార్టీగా, సామాజిక న్యాయానికి పోరాడే శక్తిగా



నిలుస్తుందన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు, రైతు సదుపాయాలు, మహిళల రక్షణ, కార్మికులకు గౌరవప్రద జీవనోపాధిఇవి సిపిఐ మొదటి రోజు నుంచి నేటి వరకు ప్రధాన లక్ష్యాలేనని చెప్పారు.మంజీరా పరివాహక ప్రాంత రైతులకు నీటి కోసం అల్లాడింపులు ఉండేవాని, మంజీరా పరివాహక ప్రాంతమైన నారాయణఖేడ్ నియోజకవర్గంలో రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయిపల్లి ప్రాంతంలో నూతన ప్రాజెక్ట్ నిర్మించడం అత్యవసరం కావడంతో అధికారులు, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
రైతులు సంవత్సరాల తరబడి ఆశించి ఏం లభించక, తోటలు ఎండిపోతున్నాయని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రైతులు తమ భూమిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తారు కనుక, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు.

**ప్రాంతీయ యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించాలన్నారు.**

యువత నిరుద్యోగ సమస్య ప్రాంతంలో పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించవచ్చని, ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు ప్రజలు కార్మికులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలివుల్ల ఖాద్రి, రైతు సమితి రాష్ట్ర అధ్యక్షుడు నరేంద్ర ప్రసాద్, ప్రజా నాట్యమండలి సభ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబడి దత్తు రెడ్డి, సిహెచ్ అశోక్, కౌన్సిల్ సభ్యులు చిరంజీవి, ఇసాక్, సతీష్, స్థానిక నాయకులు పుప్పాల అశోక్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.
కార్యక్రమం అనంతరం నాయకులు శతజయంతి కార్యక్రమాల అవసరాన్ని, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ పోరాట పంథాను ప్రజలకు వివరించారు

## రాష్ట్ర అధ్యక్షులువెంకటేశ్వరరావు అధ్యక్షతన నూతన తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక





కల్హే ర్. 16. నవంబర్ ప్రజా జ్యోతి.
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని తెలంగాణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తేదీ 16 తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం సంగారెడ్డి - మెదక్ జిల్లా ఎన్నికలను శ్రీ. మామిడాల. రవికుమార్ (తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘము రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి)గారి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ దిగువ చూపబడిన నూతన కార్యవర్గము శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతూ అధ్యక్షులు - జట్ల. భాస్కర్లి అసోసియేట్ ప్రెసిడెంట్లు చింత బలరాం పట్నం. గిరి ఉపాధ్యక్షులు. కోమటి. శ్వేత ఆడెపు ఆంజనేయులు కవి. వేణుగోపాల్ గోల.యాదగిరి ప్రధాన కార్యదర్శి లికోట. వరప్రతాప్ సహాయక కార్యదర్శిలు బుజ్జుల. అరుంధతి గోంట్యాల. వెంకటేశం. బిజ్జా.మన్మోహన్ జానకిరామ్జి కోశాధికారి - న్యాలం. శివకుమార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు నూకల. రవీందర్ రుమాండ్ల. వెంకటేశం ముత్యాల. సాయి ప్రసాద్ వన్నల్దేశి. శివకుమార్ ప్రచార కార్యదర్శిలు. పుల్గం.శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు కొండి. రాజపాశికంటి.లక్ష్మి నారాయణ .ఎల్లారి శ్రీలత.దాసు.విశ్వాసు కుమార్ జింద్దం. వెంకటేశ్వర్ .కారంపూడి అరుణ్ కుమార్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎన్నికలు నిర్వహించిన నిర్వాహకులకు ధన్యవాదములు తెలపడం జరిగింది

## దివ్యాంగుల జాతీయ హక్కుల కమిటీ కల్హే ర్ గ్రామ అధ్యక్షుడిగా ఎండి ఇస్మాయిల్ ఎన్నిక.



**కల్హే ర్ .16. నవంబర్ట ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని కల్హ్ ర్ మండల కేంద్రంలో దివ్యాంగుల జాతీయ హక్కుల వేదిక (ఎన్పీఆర్డీ) కల్హేర్ మండల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్హేర్లోని రైతు వేదికలో నిర్వహించిన ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ఎం.డి. ఇస్మాయిల్. ఎన్నుకున్నట్లు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బస్వరాజ్ పాటిల్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా కటికే జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా సిటి సాయిలుతో పాటు మరో ఆరుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నామని. సమస్యలపై నిరంతరం పోరాడుతామని. వికలాంగులకు సాయ సహకారాలు అందించడానికి వికలాంగుల హక్కుల పోరాటం కృషి చేస్తామని నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన ఎండి ఇస్మాయిల్ తెలిపారు. కృతజ్ఞత అభినందనలు తెలుపుతూ అందరికీ శు భాకాంక్షలు తెలపడం జరిగింది.


## ఓపెన్ టెన్త్, ఇంటర్ అద్భుత అవకాశం

కొల్చారం నవంబర్ 16: (ప్రజాజ్యోతి) మండలంలో ని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆదివారం పదవ తరగతి లో 38 మంది, ఇంటర్మీడియట్లో 45 మంది తరగతికి హాజరయ్యారు. వారికి ఉపాధ్యాయులు ఆర్ శ్రీధర్ రెడ్డి, ఓం ప్రకాష్ పుస్తకాలను పంపిణీ చేశారు. చదువు మధ్యలో ఆపివేసిన వారికి ఓపెన్ టెన్త్, ఇంటర్ మంచి అవకాశం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# ఎమ్మెల్యే యాదయ్యకు చిరకాల స్నేహబంధం పెళ్లి వేడుక

### పెళ్లికి హాజరైన చేవెళ్ళ ఎమ్మెల్యే యాదయ్య
### 20 ఏళ్ల క్రితం ఒకేసారి ఎంపీపీగా ఎన్నికైన దప్పు యాదయ్య కాలే యాదయ్య.
### రాజకీయ హెూదా మారినా స్నేహం మాత్రం అలాగే



కొండాపూర్ ప్రజా జ్యోతి

ఇరవై సంవత్సరాల క్రితం పక్కపక్క మండలాల్లో ఒకేసారి ఎంపీపీగా ఎన్నికై ప్రజాసేవలో ముద్రవేసిన చిలకాల మిత్రులు, కొండాపూర్ మాజీ ఎంపీపీ దప్పు యాదయ్య చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యల మధ్య సాగుతున్న స్నేహబంధం మరోసారి వెలుగులోకి వచ్చింది. తమ ఆత్మీయ మిత్రుడి కుటుంబ సంతోషానికి భాగస్వామ్యమవుతూ చేవెళ్ళ ఎమ్మెల్యే యాదయ్య హాజరై దప్పు యాదయ్య కూతురు వివాహానికి ఆశీర్వాదాలు అందించారు. వివాహ వేడుకలో ఎమ్మెల్యేను గౌరవపూర్వకంగా స్వాగతించిన మిత్రుడు యాదయ్య పదవులు మారినా, బాధ్యతలు మారినాస్నేహం మాత్రం మారకుండా కొనసాగుతున్న గొప్ప ఉదాహరణ ఇదే" అని ఆనందం వ్యక్తం చేశారు. నాయకుల అనుబంధాన్ని ప్రశంసిస్తూ, "ఇలాంటి స్నేహం రాజకీయాలకు మించి మనిషితనాన్ని చాటుతుంది" అని అభిప్రాయపడ్డారు.. కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధువులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు వేగంగా జరగాలి

### అక్రమాలకు తావు లేకుండా ధాన్యం కొనుగోలు

**27,993 మంది రైతుల నుండి**

**1,19,461.560 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని**

**కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు**

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 16:

జిల్లా పరిధిలోని శంకరంపేట్ (ఆర్) మండలం లోని అంబాజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందో లేదో స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు వేగంగా జరగాలని గత సంవత్సరం ఇదే నెలలో 11,865 మంది రైతుల నుంచి 68,669.640 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71 కోట్ల రూపాయలను చెల్లించగా...

ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివర కు 27,993 మంది రైతుల నుండి 1,19,461.560 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కింద ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని, తేమ శాతం నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ధాన్యం తూకాలు సక్రమంగా జరుగుతున్నాయా, గోదాముల్లో నిల్వలు గన్ని బ్యాగ్ లు పూర్తిగా ఉన్నాయన్నారు. అధికారులు రైతులకు సకాలంలో చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# భక్తి చింతనతోనే ఆత్మ శుద్ధి

### ఎమ్మెల్యే సోదరుడు పి చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి)**
సంగారెడ్డి జిల్లా మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో అతిపురతనమైన ప్రసిద్ధి చెందిన సాంబ శివ స్వామి ఆలయం లో కార్తీక మాసం పురస్కరించుకొని సప్త కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ భక్తి చింతనతోనే ఆత్మ శుద్ధి అవుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం సప్తహ కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమలు నిర్వహించరు. కాంగ్రెస్ నాయకులు బ్రహ్మానందరెడ్డి,రాజు మాజీ సర్పంచ్లు,విష్ణువర్ధన్ రెడ్డి, మల్లయ్య, శివ్ లింగప్ప,రవి, రాంచందర్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం!

## కరెంట్ షాక్ తో ఎద్దు మృతి



**అందోలు, నవంబర్16, (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా అందోలు మండలం జోగిపేట పట్టణ వాసి కుమ్మరి మహేష్ వృత్తి రీత్యా వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి కొన సాగిస్తున్నాడు. తన వ్యవసాయ భూమిలో దుక్కి దున్నిన అనంతరం మధ్యాహ్నం సమయంలో ఎడ్లను మేతకు వదిలాడు. ఇదే సమయంలో తాను భోజనానికి ఉపక్రమించాడు. మేతమేసుకుంటూ అటుగా వెళ్లిన ఎద్దు కంచలేని ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లి వైర్లకు తగిలి గిలగిలా తన్నుకుంటుండగా మహేష్ ఎద్దును కాపాడే ప్రయత్నాలు ఫలించలేదు. కళ్ళ ముందే తాను ప్రేమగా రాము అని పిలుచుకునే ఎద్దు చనిపోతుంటే గుండెలవిసేలా ఏడ్చాడు. గత నెలలో కుమ్మరి సుధాకర్ కు చెందిన 70వేల విలువ చేసే బర్రె కూడా ఇదే ట్రాన్స్ఫార్మర్ వద్ద కరెంట్ షాక్ తోనే చనిపోయిందని, ఇదే విషయమై తాము పలుసార్లు విద్యుత్ అధికారులకు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ చర్యలు చేపట్టాలని కోరామన్నారు. అయినా విద్యుత్ అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. విద్యుత్ అధికారులు పట్టించుకుని ఉంటే ఈరోజు 80 వెల విలువ చేసే నా ఎద్దు చనిపోయేది కాదన్నారు. ఒకే కుటుంబంలో నెలరోజుల వ్యవధిలోనే రెండు పశువులు మృతి చెందడంతో బాధిత కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలా జరిగిందని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. ప్రతినిత్యం రైతులు కూడా ఇదే ప్రాంతంలో వ్యవసాయ పనుల నిమిత్తం తిరుగుతూ ఉంటారని, అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ కొరకు ఫెన్సింగ్ వేయాలని, ట్రాన్స్ఫార్మర్ కు ఎత్తైన గద్దె ఏర్పాటు చేయాలని, బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ హోరాహోరి పోరు

### పోలీస్ జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ - జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

### ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు






మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 16: మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సిబ్బంది మరియు జర్నలిస్టుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు జట్లూ ఉత్సాహంతో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాయి.
మ్యాచ్ ప్రారంభానికి ముందుగా రెండు జట్లు గ్రౌండ్కు చేరుకున్నాయి. మొదట టాస్ గెలిచిన జర్నలిస్టుల జట్టు కెప్టెన్ నరేష్ గౌడ్ బ్యాటింగ్ ఎంచుకున్నారు. ప్రతిభావంతమైన షాట్లతో జర్నలిస్టుల జట్టు 15.5 ఓవర్లలో 101 పరుగులు 10 వికెట్లు కోల్పోయారు.
తదుపరి ఇన్నింగ్స్లో 102 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా పోలీస్ జట్టు క్రమబద్ధంగా రన్స్ సాధిస్తూ ముందుకు సాగింది. 2 వికెట్లు మాత్రమే కోల్పోయి, 11.4 ఓవర్లలో లక్ష్యాన్ని చెదించగలిగింది. చివరి పరుగును స్వయంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు చేసి జట్టుకు విజయాన్ని అందించారు.
మ్యాచ్లో అత్యధిక పరుగులు చేసిన నరేష్ ఆర్ఎస్ఐ గారికి "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" బహుమతిని, రన్నరప్గా నిలిచిన జర్నలిస్టుల జట్టుకు, విన్నర్గా నిలిచిన పోలీస్ జట్టుకు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మరియు మెదక్ ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు .జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, జట్టు భావన అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్– మీడియా సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఇలాంటి స్నేహపూర్వక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో మెదక్ పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో అత్యాధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్నా క్రికెట్ గ్రౌండ్ ను అతి త్వరలో ఒక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ తో ప్రారంభింప చేస్తామన్నారు. జిల్లా యువత కు ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపు లు నిర్వహించే విధంగా కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని స్నేహపూర్వహక మ్యాచ్ లు నిర్వహిస్తామని ఎస్పీ గారు తెలిపారు.ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ , మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ , తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్ , ఏఆర్ డియస్పి రంగా నాయక్ , సీఐ లు వెంకట రాజా గౌడ్ , రాజా శేఖర్ రెడ్డి , జర్జ్ , ఆర్ఐ లు శైలందర్ , రామకృష్ణ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేష్ గౌడ్, జర్నలిస్ట్ మిత్రులు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష దీపోత్సవ వేడుకలు

### శ్రీ లలితా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో 1299వ చండీయాగం

### ఆలయ వ్యవస్థాపకులు, దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ





తూప్రాన్, ప్రజాజ్యోతి, నవంబర్ 16: తూప్రాన్ పురపాలిక పరిధిలోని వెంకటాపురంలో శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో లక్షదీపోత్సవ వేడుకలను ఆలయ వ్యవస్థాపకులు, దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీపం శుభాలకు, జ్ఞానానికి సంకేతమని దేవీ ఉపాసకులు బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ అన్నారు. ఆలయంలో లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులనుద్దేశించి ప్రవచించారు. దీపారాధన చేయడం అంటే మహాలక్ష్మిని ఆహ్వానించడమన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వివిధ ఆకృతుల్లో దీపాలు వెలిగించారు. ఆలయ ప్రాంగణంలోని శ్రీ లలిత పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం అమ్మవారి మహాపూజ,1299వ చండీయాగం, మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం, సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సాయం సంధ్యా వేళలో లక్ష దీపోత్సవం ఘనంగా నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్తీక మాసం లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పండితులు సాయి శర్మ, రామకృష్ణ, శరత్, నాగేందర్, విష్ణువర్ధన్, హర్షవర్ధన్ మరియు ఇతర పండితులు పాల్గొన్నారు.